రేషన్‌కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలి

మాడుగుల తహశీల్దార్ రమాదేవి

విశాలాంధ్ర-వి.మాడుగుల : మండలంలోని రేషన్‌కార్డు లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మాడుగుల తహశీల్దార్ కే.రమాదేవి తెలిపారు. ఈనెల 31వరకు తమకు సంబంధించిన చౌక డిపో డీలర్ వద్ద ఈకేవైసీ ప్రక్రియను చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈకేవైసీ చేయించుకోకపోతే వచ్చే నెలలో రేషన్ సరుకులు అందని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. కావున తప్పనిసరిగా ఈ ప్రక్రియను చేయించుకోవాల్సిన అవశ్యకత ఉందని తహశీల్దార్ రమాదేవి అన్నారు.

అవరోధాలను ఎదుర్కొంటూ అభివృద్ధివైపు పరుగులు

అసెంబ్లీలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



విశాలాంధ్ర-అనకాపల్లి : చాలా కష్టతరమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రావటం ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం అప్పుల పాలై బహుశా దేశంలోనే అధిక వడ్డీలు చెల్లిస్తున్నటువంటి రాష్ట్రం మన రాష్ట్రమే జీసీడీపీలో 65% అప్పులు వడ్డీలకు వెళ్లే పరిస్థితిలో ఉంది అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకోవడం అనేది చాలా సాహసోపేత్తమైన చర్య ఈ కష్టకాలంలో విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రావటం మన అదృష్టం అని అన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సంపూర్ణ అవగాహన మంచి బడ్జెట్ ప్రవేశ పెట్టడమే కాకుండా సంపదలు పెరిగే భాగంగా ఈ బడ్జెట్ను నిరూపించడం, తీసుకురావటం గతంలో కంటే క్యాపిటల్ ఇన్కమ్ ఎక్కువగా పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే జీఎస్ డిపి 16 లక్షల కోట్లకు పెరిగింది గతంలో కంటే నాలుగు శాతం పెరిగిందని తెలియజేశారు. తక్కువ కాలంలోనే ఇంత గ్రోత్ రావటం ఎప్పుడు జరగలేదని తెలియజేశారు. పర్కేపిట ఇన్కమ్ 2017-18 సంవత్సరం చంద్రబాబు నాయుడు గారి హయాంలో 14.6% గత ప్రభుత్వ హయాంలో 8.6% దిగజారి పోయింది ఇప్పుడు మళ్లీ 12.8 కి పెరిగిందని తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ రంగం చూస్తే 2017-18 సంవత్సరంలో చంద్రబాబునాయుడు హయాంలో 18.2% అభివృద్ధి ఉంటే గత ప్రభుత్వం హయాంలో-1.58% దిగజారి పోయిందని గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈబడ్జెట్‌ని రూపొందించి ముందుకు తీసుకురావటం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అలాగే రెవెన్యూ డెఫ్సిటివ్ చూస్తుంటే గత ప్రభుత్వం హయాంలో 2.7% నుంచి 2.4% తగ్గించే ప్రయత్నాలు గానీ ఆహ్వానించవలసినటువంటి ప్రయత్నాలు. గత ప్రభుత్వంలో బడ్జెట్ కేటాయింపులు పూర్తిగా ఉన్నాయి కానీ ఏశాఖకు ఖర్చు పెట్టినటువంటి దోహత లేదు అని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ చూసుకుంటున్నటువంటి ది అయితే కేవలం జీతాలకు 92 వేల కోట్ల రూపాయలు వెళ్ళిపోతుంది. డెడ్ సర్వీసింగ్ సుమారు 60వేల కోట్లు మన బడ్జెట్లో లక్ష అరవై వేల కోట్ల రూపాయలు వీటికి వెళ్ళిపోతుంది ఇంకా మిగిలేది చాలా తక్కువ అయినటువంటి చాలా కష్టతరమైన పద్ధతి అయినా సరే సమర్ధవంతంగా పరిశ్రమలలో రెవెన్యూ జనరేట్ చేసి ఈ లోటుని భర్తీ చేసుకోవడం అనేటటువంటి కార్యక్రమం చాలా గొప్పదని అభినందించారు. మైనింగ్ గతంలో 38% గ్రోత్ ఉండేది గత ప్రభుత్వ హయాంలో 12 శాతానికి పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన సంపాదనను ప్రైవేట్ వ్యక్తులు కొల్లగొట్టి ఈ రాష్ట్రానికి సంపద రాకుండా చేసినటువంటి ఆ వ్యక్తుల మీద చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సంపదను మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే విధంగా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమ విభాగానికి వస్తే 16% ఉన్నటువంటి గ్రోత్ 8.4% పడిపోయిందని తెలియజేశారు అలాగే అన్ని రంగాల్లో వాణిజ్య రంగం 36% గ్రోత్ నుండి 9% పడిపోయింది. రవాణా శాఖ 14 నుంచి 10 శాతం ఇంచు మించు అన్ని శాఖల్లోనూ తగ్గిపోయినటువంటి పరిస్థితు లన్నింటినీ చొక్కా పెట్టుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలియపరిచారు. పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ముఖ్యంగా ఈ ప్రభుత్వం ఆర్థిక శాఖ రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రతిష్టపరిచే కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ విద్యా శాఖలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు. యువ నాయకులు నారా లోకేష్ ఉపాధ్యాయ శాఖలో 16 వేల ఉద్యోగాలు వేసే ప్రక్రియను మొదలుపెట్టారని అభినందించారు. యూనివర్సిటీలో పోస్టులు ఖాళీ ఉన్నాయి 4,200 అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఉన్నటువంటి పోస్టులు ఉంటే 3000 మాత్రమే ఖాళీ ఉన్నాయి 1200 మంది మాత్రమే పనిచేస్తున్నారు పూర్తిస్థాయిలో ప్రతిష్ట పరచడమే కాకుండా. రెవిన్యూ శాఖలో 660 మండలాలు ఉంటే కేవలం 350 మండలాలకు మాత్రమే ఉన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను తగ్గించాలని తెలిపారు. హెల్త్ డిపార్ట్మెంట్లో అడల్ట్రేషన్‌కి సంబంధించినటువంటి అధికారులు ఎవరూ లేరు ప్రత్యేకమైనటువంటి నిధులు కేటాయించి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక మంచి ప్రతిపాదన తీసుకొచ్చి అభివృద్ధి బాట వైపు సంపద సృష్టి వైపు తీసుకువెళ్లే మంచి మార్గం అప్రపరేషన్ బిల్ దీనికి సంపూర్ణంగా మా జనసేన పార్టీ నుంచి నా పూర్తి మద్దతు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను అని తెలిపారు.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

చోడవరం కార్మిక సంక్షేమ శాఖ అధికారి పి.సూర్యనారాయణ

విశాలాంధ్ర-చోడవరం : పబ్లిక్ అండ్ ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని చోడవరం కార్మిక సంక్షేమశాఖ అధికారి పి.సూర్యనారాయణ తెలిపారు. చోడవరం, కె.కోటపాడు, సబ్బవరం, మాడుగుల, బుచ్చయ్యపేట, చీడికాడ, దేవరాపల్లి, రావికమతం మండల పరిధిలోని గ్రామాలు పట్టణాల్లో వస్త్ర దుఖాణాలు, హెూటల్స్, సినిమా హాళ్లు, పబ్లిక్ & ప్రైవేట్ ఆసుపత్రులు తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆయా సంస్థల యాజమాన్యాలు కనీస వేతనాలు చెల్లించాలని లేకుంటే చట్ట ప్రకారం ఆయా సంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులచే రోజుకు 8 గంటలు మాత్రమే పని చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు హెల్పర్లకు రూ.11,799లు, సేల్స్ మేన్, టైలర్లకు రూ.12,731లు, పంపు బాయ్ కి రూ. 12,255లు, హెూటలు లో సప్లయర్కు రూ.12, 975 లు, క్లీనర్ కు రూ.12,150లు, సినిమా హాలు ఆపరేటర్ కు రూ. 14,220, బుకింగ్ క్లర్క్ కు రూ.12, 885, గేట్ మ్యాన్ కు రూ.12646లు జీతాలు ఇవ్వాలని తెలియజేశారు. నెలవారి వేతనాలు తక్కువగా చెల్లించే యాజమాన్యాల వివరాలు తెలియజేయాలన్నారు. కార్మిక శాఖ అధికారి ఫోన్ నెంబర్ 94925 55018కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్వారీ వాహనాలతో భారీ ప్రమాదాలు

నిబంధనలు పాటించకపోతే లారీలు సీజ్: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి/కలెక్టరేట్ : నిబంధనలు పాటించని రాయిని రవాణాచేసే క్వారీ వాహనాలను సీజ్ చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులు, క్వారీలు, లారీల యజమానుల అసోసియేషన్‌లతో రోడ్డు ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్వారీ లారీలు మూలంగా దారుణమైన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అధిక లోడుతో వెళ్లి రైల్వే అండర్ బ్రిడ్జి డీకొనడం మూలంగా రైల్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇకముందు ఇటువంటివి జరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరిక చేసారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణమవుతున్న క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. నిబంధనలు ప్రకారం నడుచుకొనపోతే జిల్లాలో క్వారీ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు ప్రజల సౌకర్యార్థం వేయడం జరిగిందని, భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరిగి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి.మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ కె.వి. నాయుడు, మైన్స్ అండ్ జియోలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేయాలి

విశాలాంధ్ర-పరవాద : గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గొర్లివానిపాలెంలోని పని ప్రదేశంలో బుధవారం ఉపాధికూలీలు ఆందోళన చేపట్టారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రూ.2లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ రోజుకి రూ.600 కూలీ చెల్లించాలని, పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదన్నారు. గత మూడేళ్లుగా బడ్జెట్లో నిధులకు కోత విధించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని, దీనికి తోడు ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు చెల్లించిన తర్వాతే కూలీలను చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. 40 శాతం సమ్మర్ అలవెన్సులు చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పార, గునపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019 - 20లో 71 వేల కోట్లు కేటాయించగా 2024కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారన్నారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి. అప్పారావు, ఎ. వరలక్ష్మి, మనీ, పార్వతి, ఉమా, అప్పల నరసింహ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కె.కోటపాడు : ఈనెల 22 నుంచి కేజీబీవీ లో ప్రవేశాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోటపాడు కేజీబీవీ ప్రిన్సిపాల్ చిన్నమ్మలు తెలిపారు . 2025 -26 సంవత్సరానికి కేజీబీవీలో 7,11 తరగతులలో ప్రవేశాల కోసం అలాగే 8, 9, 10, 12, తరగతుల్లో మిగిలిన సీట్లు బర్తీకోసం బాలికల నుండి ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు స్వీకరించబడుతాయని ఆమె తెలిపారు. వీరితోపాటు అనాథలు బడి బయట పిల్లలు డ్రాపౌట్స్, పేద బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, బాలికలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని అలాగే సంబంధిత పాఠశాలల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చునని ఆమె తెలిపారు.

వంగలి గ్రామంలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-సబ్బవరం : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని వంగలి గ్రామంలో బుధవారం మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆధ్వర్యంలో డ్రైనేజ్ కాలవలో ఉన్న పూడుక తీత పనులు వెంటనే చేయించాలని నిరసనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంగలి గ్రామంలో ఉన్న డ్రైనేజీ కాలవలలో పూడికతీత పనులు పంచాయతీ అధికారులు తక్షణమే చేయించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా మురుగు నీటి పారుదల లేకపోవడంతో ప్రజలను దోమలు వెంటాడుతున్నాయి అని అన్నారు. దోమల నిర్మలనకు అవసరమైన చర్యలు పంచాయతీ అధికారులు తక్షణమే చేపట్టి ప్రజలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వై సోంబాబు, సిపిఎం పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

లైన్ ఇన్‌స్పెక్టర్‌కు జాతీయ స్థాయిలో అవార్డు

విశాలాంధ్ర-మాకవరపాలెం : జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న లైన్ ఇన్స్పెక్టర్ బొంతు మాణిక్యాలరావును ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న మాణిక్యాలరావు జాతీయ లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా ఇటీవల ఢిల్లీలో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి మాణిక్యాలరావును నర్సీపట్నం డీఈ రామకృష్ణ, ఎడి త్రినాథరావు, ఏఈ బాలకృష్ణ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 27న మాకవరపాలెం ఎంపీపీ ఎన్నిక

విశాలాంధ్ర-మాకవరపాలెం : ఈనెల 27న మాకవరపాలెం ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నుంచి ఉత్తర్వులు అందినట్లు ఎంపీడీవో సీతామహలక్ష్మి తెలిపారు. ఎంపీపీ ఎన్నికకు సంబంధించి 23వ తేదీ నోటిఫికేషన్ జారీ చేసి 27వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మాకవరపాలెం ఎంపీపీ సత్యనారాయణ రాజీనామాతో వైస్ ఎంపీపీ రుత్తల. లక్ష్మి ఇన్చార్జ్ ఎంపీపీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా సోమన్నదొర

విశాలాంధ్ర-అనకాపల్లి : రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (1104) సర్వసభ సమావేశంలో స్థానిక వివేకానంద చారిబుల్ ట్రస్ట్ హాల్లో జరిగింది. సభ్యులందరూ ఏకగ్రీవంగా అనకాపల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులుగా పడాల సోమన్న దొర, సెక్రటరీగా అనకాపల్లి నూకరాజు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. డిస్కమ్(ఐదు జిల్లాల యూనియన్ సెక్రెటరీ) వి ఎస్ ఆర్ కే గణపతి, రీజినల్ సెక్రెటరీ ఎస్.చిరంజీవులు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి డివిజన్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులను కూడా వారి పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ.(1104) యూనియన్ అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు. గతంలో కంటే నేడు టెక్నాలజీ అభివృద్ధి చెందిందని, మన పని చేస్తున్న సంస్థ పై, టెక్నాలజీ లో అందరూ అవగాహన ఉంటేనే, మన సమస్యలు పోరాడి సాధించుకు వచ్చునని ఆయన తెలియజేశారు. మన యూనియన్ ద్వారా ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించామని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం జిల్లాలు విభజన చేయడం వల్ల మనకు నష్టం వాటిల్లిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని త్వరగా బత్తి చేయాలని ఆయన తెలియజేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో (1104) యూనియన్ ముందు ఉందని అని తెలియజేశారు. యూనియన్ న్యాయపోరాటాలు చేసి నష్ట పోయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం వచ్చేలా చేసింది అంటే అది 1104 యూనియన్ కృషి అని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర యూనియన్ నాయకులకు అనకాపల్లి బ్రాంచ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్.గా పేరపు వెంకట రాంబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఓ. శ్రీనివాసరావు, సి.హెచ్. వి.సత్యనారాయణ ఆఫీస్ సెక్రటరీగా సిహెచ్ వి. వి కుమార్, కోశాధికారిగా వెంపల శంకర రావు, వైస్ ప్రెసిడెంట్‌గా కరణం ఈశ్వరరావు,ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమము లో రీజనల్ ఉపాధ్యక్షులు చవితిని నర్సింగ రావు, రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ వి. కుంచు బాబు, యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా ఈకేవైసీ చేసుకోవాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలోని రేషన్ కార్డుదారులు ఈ నెల 31వ తేదీలోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల తహసీల్దార్ లోకవరపు రామారావు తెలిపారు. ఈ నెల 31వ తేదీలోగా ఈ-కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి రేషన్ సరకులు బట్వాడా చేస్తామన్నారు. ఈ కేవైసీ చేసుకోని వారికి సరకుల బట్వాడా నిలిపి వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో స్థానిక రేషన్ డీలర్ల దగ్గర ఈ కేవైసీ చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు.

మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర- వి.మాడుగుల : మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ శివారు సిరిపురం గిరిజన గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మాడుగుల మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కే.భవాని మాట్లాడారు. సిరిపురం గిరిజన గ్రామానికి మంచి నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. ఇది వరకు ఇంటింటి కుళాయి మంజూరు చేశారని, గ్రామంలో రిగ్గుతో రంధ్రం కోయగా నీరు పడిందని కొళాయిలు ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్ కట్టించి నీరు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారని, ఇప్పటివరకు ఇంటింటి కొళాయిలు మా గ్రామానికి ఏర్పాటు చేయలేదన్నారు. మంచి నీరు మోటార్ కూడా వేయలేదని ఇంటింటి కొళాయి లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సిరిపురం గ్రామానికి మంచినీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లింగంపేట నూకాలమ్మ తల్లి గరగలు ఊరేగింపు

ఆలయ కమిటీ చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి

విశాలాంధ్ర-గొలుగొండ : ఈనెల 28నుండి జరిగే గ్రామ దేవత లింగంపేట నూకాలమ్మ ఉత్సవాల ప్రారంభోత్సవ సందర్భంగా బుధవారం లింగంపేట గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి ఆధ్వర్యంలో నూకాలమ్మ తల్లి గరగలు తీసి ఊరేగింపు నిర్వహించారు. గ్రామఆచారం ప్రకారం ఉత్సవాలకు పది రోజులు ముందుగా గరగలకు గ్రామస్తులంతా పూజలు నిర్వహించి ముందుగా గొలుగొండ పంపిస్తారు. అనంతరం గొలుగొండ గ్రామంలో గరగలు ఊరేగింపు జరిగిన తర్వాత మండలానికి చుట్టుప్రక్కల ఉన్న కొయ్యూరు చింతపల్లి నర్సీపట్నం గూడెం కొత్త వీధి తదితర మండలాలకు ఉత్సవాల ప్రచారం నిమిత్తం గరగల ఊరేగింపు జరుగుతుంది. ఈ సందర్భంగా లింగంపేట గ్రామంలో ఉదయాన్నే ప్రజలంతా గరగలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సాగనంపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, గింజర్తి మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ లంక సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్, నూకాలమ్మ దేవస్థానం డైరెక్టర్లు ఎర్రా నాగేశ్వరరావు, కొప్పోజు లక్ష్మి, మిడతన రత్నం, ఆలయ అర్చకులు గోలకొండ త్రిమూర్తుల, గోలకొండ కుటుంబీకులు లతో పాటుగా పలువురు టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : రాష్ట్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను రాష్ట్ర పథక సంచాలకులు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అమరావతి వారు ప్రకటన విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష జిల్లా ప్రోజెక్టు అధికారి ఆర్. జయప్రకాష్ తెలిపారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అనకాపల్లి జిల్లాలో గల 20 (టైప్-3) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) 6,11 తరగతులలో ప్రవేశాలతో పాటు 7,8 మరియు 9 తరగతులలో ఖాళీలను కూడా భర్తీ చేయుటకు గాను ఈ నెల తేదీ 22 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 20 విద్యాలయంలో 1600 సీట్లు కు ప్రవేశాలకు కల్పించామన్నారు. కావున అనాథలు బడి బయట ఉన్న బాలికలు, డ్రాపౌట్స్, దారిద్ర రేఖకు దిగువ ఉన్న బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీలు, వలస కార్మికులు, తల్లిదండ్రులలో ఒకరే ఉన్నవారు అర్హులని అటువంటి వారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని తెలిపారు. వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూపాయలు 1.20 లక్షలు పట్టణ ప్రాంతాలలో 1.40 లక్షలు ఉన్నవారు మాత్రమే అర్హులని తెలియజేసారు. మరియు అర్హులైన బాలికలు కేజీబీవీ లలో దరఖాస్తులు చేసుకునేందుకుగాను బాలికతో పాటు తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికేట్, ఒక పాస్పోర్ట్ ఫోటో తో పాటు ఫోన్ నెంబరు ఉంటే http://apkgbv.apcfss.in దరఖాస్తు చేసుకొన వచ్చు లేదా దగ్గరలో ఉన్న కేజీబీవీకి వెళ్లి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేయవలేనని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి తెలిపారు. అర్హులైన బాలికలు ఈనెల 22వ తేది నుండి ఏప్రిల్ 11వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలసినదిగాను, ఇందు విషయమై ఎటువంటి సందేహములకైనను సమగ్ర శిక్ష అనకాపల్లి వారి కార్యాలయంలో ఫోన్ నెంబరు 7729882022 ను సంప్రదించవలసిందిగా కోరారు.

పాస్‌పోర్టు పోయినది

అన్నంరాజు, S/o.అప్పలనాయుడు అనే నేను తే.07-03-2025దిన అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం రాజకోడూరు పంచాయతీ, వెలుచూరు గ్రామంలో గల మా కొత్త ఇంటికి సామాన్లు మారుస్తున్నప్పుడు మార్గ మధ్యలో నా బ్యాగ్ పడిపోయినది. అందులో పదవ తరగతి సర్టిఫికెట్, V5433063 నెంబరు గల పాస్ పోర్టు పోయినవి. ఇవి ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

ఫోన్ నెం.8688731644

రేఖా నెంబర్ 19/2025, తేది. 19.03.2025.

గ్రామ పంచాయతీ కార్యాలయము,
పాయకరావుపేట.

టెండర్ నోటీసు

అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ సుదహరించిన దాఖలా గల పనులకు అవసరమగు కాంట్రాక్టు లేబరును సరఫరా చేయుటకు షీల్డ్ టెండరులను సదరు పనికి ఎదురుగా చూపబడిన టెండరు దరావత్తును ఏ జాతీయ బ్యాంకునందైన పంచాయతీ కార్యదర్శి వారి పేరున జారీ కాబడిన డిడి జతపరచి తే 25.03.2025ది మంగళవారము ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు టెండర్ల కోసం కేటాయించబడిన టెండరు బాక్సులో వేయవలెను. అప్పటివరకు దాఖలుకాబడిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం గం. 3.00లకు అప్పటికీ హాజరుగా వున్న టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ.నెం.	టెండరు వివరములు	దరావత్తు
1.	2025-26 ఆర్థిక సం.లో కాంట్రాక్టు పద్ధతిపై పారిశుధ్య పనుల నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు	10,000/-
2.	2025-26 ఆర్థిక సం.లో కాంట్రాక్టు పద్ధతిపై నీటి సరఫరా స్కీములు మరియు అందుకు అనుసందానించియున్న పైపులైన్లు మరియు వీధి కొళాయిల రిపేరు పనులు నిర్వహణ పనులకు అవసరమైన లేబరును సరఫరా చేయుటకు	5,000/-
3.	2025-26 ఆర్థిక సం.లో గ్రామ పంచాయతీకి గల ఐదు సులాబ్ కాంప్లెక్సులలో పారిశుధ్య పనులు నిర్వహణకు అవసరమైన లేబరును సరఫరా చేయుటకు	3,000/-
4.	2025-26 ఆర్థిక సం.లో గ్రామ పంచాయతీ కార్యాలయము నందు గల కంప్యూటర్ ద్వారా డేటా ఎంట్రీ పనులు మరియు ఇతర కార్యాలయ పనులు చేయుటకు	2,000/-

షరతులు :-

1. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు టెండర్లు దాఖలు చేయుటకు అర్హత లేదు.
2. టెండరు దాఖలు చేసే వారు గ్రామ పంచాయతీకి సరఫరా చేయు పనివారల లిష్టు దాఖలు తెలియజేయవలెను. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి టెండరుదారునికి చెల్లింపులు చేయబడును మరియు సదరు పనులను పంచాయతీ కార్యదర్శి వారి సూచనల మేరకు సక్రమముగా నిర్వహించవలసియుండును.
3. నీటి సరఫరా పనులకు టెండరు దాఖలు చేసిన టెండరుదారులు సదరు పనులపై సుమారు 5 సం.లు ఏ డిపార్టుమెంటునందైనా అనుభవ ధృవపత్రమును టెండరుతో జత చేయవలెను.
4. కంప్యూటర్ ఆపరేటర్ పనులకు టెండరు వేయుటకు ఏదైనా డిపార్టుమెంటులో 5 సంవత్సరముల అనుభవము గల ధృవపత్రము టెండరుతో జతపరచవలెను. కంప్యూటర్ డేటా ఎంట్రీ గల సర్టిఫికేటు జత చేయవలెను.

(సం) యల్.ఎ. శివరామమ్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ-పాయకరావుపేట.

-// అసలుకు సరైన నకలు//-

దీని నకలు గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు మరియు ముఖ్య ప్రదేశాలలో అతికించడమైనది.